Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

స్పాట్ ఎడిషన్

epaper.telanganaveena.com హైదరాబాద్ గురువారం 04.07.2024

## అభివృద్ధికి సహకరించాలని ప్రధానికి విన్నవించాం : సీఎం రేవంత్



తెలంగాణవీణ,జాతీయం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన రెండో రోజు కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సీఎం భేటీ అయ్యారు. సీఎం వెంట ప్రధాని మోదీ వద్దకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కూడా వెళ్లారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అలాగే విభజన హామీలపై కూడా చర్చించినట్లు తెలుస్తోంది.

## పీసీబీ ఫైల్స్, రిపోర్టుల దగ్ధం.. డిప్యూటీ సీఎం పవన్ సీరియస్..




తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

* పీసీబీ ఫైల్స్.. రిపోర్టుల దగ్ధం..
* కాలుష్య నియంత్రణ మండలి ఫైల్స్ దగ్ధంపై పవన్ సీరియస్..
* ఆ ఫైల్స్.. రిపోర్టులకు సంబంధించిన వివరాలను తక్షణమే అందించాలని ఆదేశాలు..
* బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యల తప్పవని స్పష్టం చేసిన ఏపీ డిప్యూటీ సీఎం..

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రులు, ఎంపీలు



### మన్యం వీరుడి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి – ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



KONIDALA PAWAN KALYAN
Deputy Chief Minister
Panchayat Raj, Rural Development & Rural Water Supply; Environment, Forest, Science and Technology
Government of Andhra Pradesh

DEPUTY CHIEF MINISTER

Room No. 212, 1st Floor, Building No. 2, A.P. Secretariat, Velagapudi, Amaravati - 522 238, Andhra Pradesh

04.07.2024

**మన్యం వీరుడి పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి**

బ్రిటిష్ పాలకులపై పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు శ్రీ అల్లూరి సీతారామరాజు పేరు వింటేనే ఒక మహోజ్వల శక్తి, స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ అందుతాయి. ఆ మన్యం వీరుడు జయంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళి అర్పిస్తున్నాను. మన చుట్టూ ఉన్న సమాజం కోసం ఆలోచించి, బాధిత వర్గాలకు బాసటగా నిలవాలని ఆ యోధుడి జీవితం తెలియచేస్తుంది. పరాయి పాలకుల చేతిలో పీడితులుగా ఉన్న గిరిజనుల కోసం పోరాడిన శ్రీ అల్లూరి సీతారామరాజు స్ఫూర్తిని నవతరం కొనసాగించాలి.

(పవన్ కళ్యాణ్)
ఉప ముఖ్యమంత్రి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

## పార్లమెంట్ లో అల్లూరి విగ్రహంపై కేంద్రానికి సీతక్క విజ్ఞప్తి..

తెలంగాణవీణ, హైదరాబాద్



* ట్యాంక్ బండ్ పై అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి సీతక్క..
* అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సీతక్క..

అల్లూరి విగ్రహ ఏర్పాటు కోసం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చేలా తెలుగు రాష్ట్రాల ఎంపీలు కృషి చేయాలని మంత్రి సీతక్క తెలిపారు. ట్యాంక్ బండ్ మీద జరుగుతున్న అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల్లో సీతక్క పాల్గొన్నారు. అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జోహార్ అల్లూరి సీతారామరాజు జోహార్లు అంటూ సీతక్క నివాళులు అర్పించారు. కొనసాగిస్తాం అల్లూరి ఆశయాలను అంటూ నినదించారు. దేశాన్ని పట్టిపీడించిన బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరుడు అల్లూరి అన్నారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రజలందరినీ ఏకం చేసిన చేసిన మహనీయుడు అల్లూరి అని తెలిపారుఅలాంటి వీరుడి 127 జయంతి వేడుకలను నిర్వహించిన క్షత్రియ సేవా సమితి సభ్యులకు అభినందలు తెలిపారు. అల్లూరి అంటేనే ఒక పోరాటం, ఒక వెలుగు, ఒక స్ఫూర్తి అన్నారు. అడవి బిడ్డల హక్కుల కోసం పోరాటం చేసి కన్నుమూసిన అమరజీవి అల్లూరి ఆశయాలు అందరికీ ఆదర్శప్రాయం అన్నారు. ఆయన ఆశయాలను భవిష్యత్ తరాలు కొనసాగించాలన్నారు. పార్లమెంట్ లో మన్యం వీరుడు అల్లూరి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అల్లూరి విగ్రహ ఏర్పాటు కోసం కేంద్రం మీద ఒత్తిడి తెచ్చేలా తెలుగు రాష్ట్రాల ఎంపీలు కృషి చేయాలని

## రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కే కేశవరావు



తెలంగాణవీణ, హైదరాబాద్

* రాజ్యసభ చైర్మన్‌కు రాజీనామా లేఖను సమర్పించిన కేకే
* నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరిన కే కేశవరావు
* కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఖర్గే

తెలంగాణ సీనియర్ రాజకీయ నాయకుడు కే కేశవరావు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. రాజ్యసభ చైర్మన్ ధన్‌ఖడ్‌కు రాజీనామా లేఖను సమర్పించారు. కే కేశవరావు నిన్న కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపాదాస్ మున్షీ, తదితరుల సమక్షంలో ఆయన కొన్నేళ్ల తర్వాత కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చారు. 2013లో కాంగ్రెస్ పార్టీని వీడిన ఆయన... తిరిగి సొంతగూటికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాజ్యసభ పదవికి రాజీనామా చేశారు.

## తెలుగు రాష్ట్రాల సీఎంల సమావేశం మంచిదే



తెలంగాణవీణ, హైదరాబాద్

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు సమావేశం కానుండటం మంచిదేనని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో పరిష్కారం కాని ఉమ్మడి సమస్యలు చర్చకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు దాటినా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిల్లీ యాత్రలు చేయడంతోనే సరిపోతోందని విమర్శించారు. పాలనాపరమైన అంశాలపై ఆయన పట్టు సాధించలేదన్నారు.

"మంత్రివర్గ విస్తరణ విషయంలో దిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇది పాత సంప్రదాయమే. ఆ పార్టీ అధినాయకత్వం ముందరి కాళ్లకు బంధం వేస్తుంది. రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా గాంధీ వస్తారని ప్రకటించి ఆ తర్వాత మాట మార్చారు. నలుగురు నాయకుల మధ్య హస్తం పార్టీ ఇరుక్కుంది. హత్యలు, అత్యాచారాలు, అరాచకత్వం పెరిగింది. పాలన పడకేసింది.. ఖజానా ఖాళీ అయింది" అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు.